తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
30 సెప్టెంబర్ 2025
Follow :



## సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనం
# బతుకమ్మ సంబరాలు

**మున్సిపల్ కమిషనర్ బి యాదగిరి.**

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనం బతుకమ్మ సంబరాలు అని మున్సిపల్ కమిషనర్ బి యాదగిరి పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బతుకమ్మ సంబరాలను మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. బతుకమ్మలకు మున్సిపల్ కమిషనర్ బి యాదగిరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మెప్మా ఆర్పీలు, మున్సిపల్ మహిళా ఉద్యోగులు, సిబ్బంది బతుకమ్మ ఆటపాటలతో అలరించారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ వైభవ ప్రతిబింబాన్ని బతుకమ్మ పండుగ చాటుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి, డిఈ మణిపాల్, మేనేజర్ నరేందర్ రెడ్డి టీఎంసీ రాజేంద్రప్రసాద్, శానిటరీఇన్స్పెక్టర్ వెంకటయ్య, మెప్మా కోఆర్డినేటర్ విశాల, ఆర్పీలు, మహిళా ఉద్యోగులు, వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



## శాంతినగర్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

తాండూరు సెప్టెంబర్ 29(జనంసాక్షి)
పట్టణంలోని శాంతినగర్ కాలనీలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరీపుకున్నారు. పెద్దేముల్ జడ్పిటీసి మాజీ సభ్యురాలు ఉప్పరి స్వరూప మల్లేశం ఆధ్వర్యంలో మహిళలు భారీగా హాజరై బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. నవరాత్రుల సందర్బంగా మహిళలు తొమ్మిదిరకాల మట్టిగాజులు వేసుకొని గౌరమ్మను పూజించారు. ఇలా 8 రోజుల పాటు వైవిధ్యంగా బతుకమ్మలను పేర్చి సంబరాలను చేసుకుంటున్నారు. ఆదివారం రాత్రి బతుకమ్మలను బస్సులో కాగ్నా నదికి తీసుకెల్లి నిమర్జనం చేశారు. కార్యక్రమంలో కాలానీకి చెందిన మహిళలు పాల్గొన్నారు.





## సాయిపూర్ సద్దుల బతుకమ్మ సంబరాలు

**మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ దీప నర్సింలు.**

**తాండూరు సెప్టెంబర్ 29(జనంసాక్షి)**
పట్టణంలోని సాయిపూర్ 9వ వార్డ్ లో తాత గుడి ఆవరణలో మంగళవారం 30న సాయంత్రం 4 గంటలకు ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ దీప నర్సింలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మరియు ఆయన సతీమణి ఆర్తి రెడ్డి హాజరవుతున్నారని వేల్లడించారు. ఈ సందర్భంగా తాండూరు పట్టణంలో వాడ వాడా నుండి మహిళలందరూ అధికసంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఆటపాటలతో సంబరాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ దీప నర్సింలు విజ్ఞప్తి చేశారు.



## దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ కొలుకుల జగన్

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 29 (జనం సాక్షి) :**
దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దుం నగర్‌లో ఏర్పాటుచేసిన అమ్మవారి మండపాన్ని డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా మగ్దుమ్ నగర్‌లో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. పండుగలు మతసామరస్యానికి ప్రతీకగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కొలుకుల జైహింద్, నిర్వాహకులు శంకర్, లక్ష్మణ్, వినోద్, విగ్నేష్, శ్రీనివాస్ ,పుప్పాల శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, రాజు, సందీప్ స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్‌లో సద్దుల బతుకమ్మ సందడి

**అల్వాల్, సెప్టెంబర్ 29(జనం సాక్షి)**
తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవ పండుగ బతుకమ్మను అల్వాల్‌లో ఘనంగా జరుపుకున్నారు. సోమవారం కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు అల్వాల్ డివిజన్‌కు చెందిన మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. రంగురంగుల చీరలతో మెరిసిన మహిళలు బతుకమ్మ చుట్టూ చేరి తాళాల కట్టులో పాటలు పాడుతూ ఆడిపాడారు. బతుకమ్మ పూల పరిమళం, సద్దుల సమర్పణతో వాతావరణం మరింత భక్తిమయంగా మారింది. చిన్నారులు కూడా పెద్దల వెంట పాటలు పాడుతూ ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "బతుకమ్మ పండుగ మన తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక. మహిళలు ఒక్కటిగా చేరి జరుపుకునే ఈ పండుగ మన సంప్రదాయాల సౌందర్యాన్ని ప్రతిబింబిస్తుంది" అన్నారు. ఆధునిక జీవనశైలిలోనూ బతుకమ్మ పండుగ ఆచారాలను కొనసాగించాల్సిన అవసరాన్ని ఆమె స్పష్టం చేశారు.



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ లోని పోచమ్మ దేవాలయంలో సోమవారం స్థానిక మహిళలు బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా మహిళలు బతుకమ్మ పాటలతో హెూరెత్తించి ఆడి పాడారు. నిజాంపేట్ సెప్టెంబర్ 29( జనం సాక్షి)**

## హయత్ నగర్ పోలీస్ స్టేషన్లో బతుకమ్మ సంబరాలు

**హయత్ నగర్, (జనం సాక్షి) :**
హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ లో మహిళా సిబ్బంది సద్దుల బతుకమ్మను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## టీజీఎస్ఆర్టీసీ ఎండీగా వై.నాగిరెడ్డి ఐపీఎస్

**హైదరాబాద్ (జనంసాక్షి) :**
**టీజీఎస్ఆర్టీసీ నూతన వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా వై.నాగిరెడ్డి, ఐపీఎస్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. బస్ భవన్‌లోని ఎండీ ఛాంబర్‌లో పూర్వపు ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు.**





# దైవచింతనతో మానసిక ప్రశాంతత

### మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లగొల్ల అశోక్ యాదవ్

**మొయినాబాద్ సెప్టెంబర్ 29 జనం సాక్షి:** దైవచింతనతో మానవునికి మానసిక ప్రశాంతత లభిస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లగొల్ల అశోక్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ లో ఏర్పాటు చేసిన దుర్గ మాత పూజలో 8వ రోజు అమ్మవారికి మహిళలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ యాదవ్ పాల్గొని దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో ముందుకెళ్లాలని దైవభక్తి కలిగినప్పుడే ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ప్రతి సంవత్సరం దుర్గామాత పూజలను నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు ఒక్కొక్క రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. ప్రతిరోజు అమ్మవారికి ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు తో పాటు దూప దీప నైవేద్యం సమర్పించి భజన కార్యక్రమాలు భక్తి పాటలతో ఆలపించడం ఎంతో గ్రామంలో ఆకర్షణీయంగా దుర్గామాత మండపంలో భక్తుల సందడి నెలకొంటుందని పేర్కొన్నారు. అమ్మవారిని ప్రతి ఒక్కరు దర్శించుకొని తమ మొక్కులను మొక్కుకోవాలని పేర్కొన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు అమ్మవారు భక్తులకు ఆదర్శంగా కొంగు బంగారంగా నిలవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు యువకులు నాయకులు భక్తులు పాల్గొన్నారు.



కుతుబుల్లాపూర్ నియోజకవర్గ దుండిగల్ మున్సిపాలిటి దుండిగల్ గ్రామంలో వీరాంజనేయ స్వామి ఆలయంలో విజయదశమి సందర్భంగా మూడు రోజుల పాటు జరిగే అమ్మవారు ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజైన సోమవారం అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి ప్రచార కమిటీ మెంబర్, లద్దిపీర్ల నర్సింగ్ గౌడ్ నేతృత్వంలో స్థానిక నాయకులు ఏ. ముత్యం రెడ్డి, అమరం గోపాల్ రెడ్డి, చిన్న ముత్యం రెడ్డి ఆలయ చైర్మన్ అమరం కృష్ణారెడ్డి, జె శ్రీనివాస్, ఈ శ్రీనివాస్ గౌడ్,. ఏ నవీన్ తదితరులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

నిజాంపేట్ సెప్టెంబర్ 29( జనం సాక్షి)



# తాడిపర్తి కోలాట బృందానికి ఘనంగా సన్మానం

**యాచారం,సెప్టెంబర్29(జనం సాక్షి) :** ప్రాచీన సాంస్కృతి సాంప్రదాయాల ను కాపాడు కోవడంలో కోలాటం ఒక వేదికగా నిలుస్తుంది అందులో భాగంగా కళావేదిక బిర్లా ఆడిటోరియం హైదరాబాదులో నిర్వహించిన సాహితీ పట్టాభిషేక మహెూత్సవంలో తాడిపత్రి గ్రామానికి చెందిన మద్దెల శశికళ కోలాట బృందం వారు చేసినటువంటి కోలాట ప్రదర్శన జానపద గీతాలు పలువురుని ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా కోలాటం కళాబృందాన్ని కళా వేదిక జాతీయ అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్ , కళావేదిక జాతీయ మహిళా అధ్యక్షురాలు గడ్డం హిస్టరీ భూషణం, కళావేదిక జాతీయ యువజన విభాగం అధ్యక్షులు గరిమెళ్ళ రాజేంద్రప్రసాద్ పలువురు కళా వేదిక కార్యవర్గం సభ్యులందరూ కోలాట కళాబృందాన్ని ఘనంగా సత్కరించారు.శాలువా మెమెంటో గజమాలతో ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా సమాజాన్ని చైతన్య పరచడంలో కళారూపాలు అందులో కోలాటం పాటల ద్వారా జనచైతన్యం చేయవచ్చని పలువురు వక్తలు మాట్లాడుతూ.. కోలాటం బృందం సభ్యులను ప్రశంసించారు. కలలను ప్రోత్సహించడం ద్వారా ప్రాచీన సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మద్దెల సత్యనారాయణ,కర్ల శ్రీనివాస్,సాహితీ వేత్తలు కవులు రచయితలు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి నిత్యవసర సరుకుల పంపిణీ



**మర్పల్లి సెప్టెంబర్ 29 (జనంసాక్షి)** మర్పల్లి మండల పరిధిలోని కల్కొడ గ్రామంలో భారీ వర్షాల వల్ల ఇండ్లలోకి వరద నీరు చేరి సర్వం కోల్పోయిన 40 కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మర్పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి మండల పరిధిలోని కల్కొడ గ్రామంలో కూలిన ఇండ్లను పరిశీలించి, పార్టీ నాయకులతో కలిసి సోమవారం నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద బాధితులు అధైర్య పడవద్దని బిఆర్ఎస్ పార్టీ పక్షాన అండగా ఉంటామని అన్నారు. వర్షాలు పడితే ఎక్కువగా వరద ముంపు ఉన్న కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇరిగేషన్ అధికారులు ఈ ప్రాంతాన్ని సందర్శించి భవిష్యత్తులో మళ్లీ ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా వాగులో పూడిక పనులు చేయాలని ఇళ్లల్లోకి వరద నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాల కారణంగా మర్పల్లి మండలంలోని వివిధ గ్రామాలలో దెబ్బతిన్న పంటలను అధికారులు పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు పంపించాలని నష్టపోయిన రైతన్నలకు ఎకరానికి 25 వేలు పంట నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్పీకర్ ప్రసాద్ కుమార్ వెంటనే మండలంలో పర్యటించి ముంపు ప్రాంతాల పరిస్థితిని, మండలంలో నష్టపోయిన పంట వివరాలను సేకరించి ప్రభుత్వపరంగా వారికి పరిహారాన్ని అందించి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివకుమార్, మాజీ వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, పార్టీ ఉపాధ్యక్షులు డి. అశోక్, రచ్చయ్య, యూత్ అధ్యక్షులు మధుకర్, మండల పార్టీ నాయకులు బట్టు రమేష్, శ్రీనివాస్, పెద్ది అంజయ్య, వెంకటేష్, యునుస్, శ్రీనివాస్, అశోక్, వికాస్ పాల్గొన్నారు

# కల్లుగీత వృత్తి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

### అయిలి వెంకన్న గౌడ్



**మొయినాబాద్ సెప్టెంబర్ 29 జనం సాక్షి :** తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత వృత్తి అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని,గీత వృత్తిపై లక్షలాది మంది ఆధారపడి జీవిస్తున్న ప్రభుత్వం పెడచెవిన పెడుతుందని గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అయిలి వెంకన్న గౌడ్ సోమవారం మొయినాబాద్ లో సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్ల శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన గౌడ్స్ సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కల్లుగీత వృత్తి రక్షణకు,గౌడ సంక్షేమానికి ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెజార్టీ టి ఎఫ్ టి లైసెన్సు దారులు అనుమతి ఉంటే తక్షణమే కల్లుగీత సొసైటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. చెట్ల మీదనుండి పడి మరణించిన,శాశ్వతవికలాంగులైన వారికి పదిలక్షల ఎక్స్ గ్రేషియాను ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇప్పటికే పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియా డబ్బులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత పాలసీలో కల్లులో 8.98% ఆల్కహాల్ ను కలుపుకునే అనుమతిని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం జరిగింది. కేరళ ప్రభుత్వంఈ తీర్పును ప్రస్తుతం అమలు చేస్తున్నది. తెలంగాణలో కేరళ కల్లుగీతపాలసీని అమలుచేసి మద్యంతో పోటీ పడలేని కల్లుగీత వృత్తిని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరును పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. కొత్తగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీలలో టిఎఫ్టి కి లేదా కల్లుగీత సొసైటీలకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని అయిలి వెంకన్న గౌడ్ డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశమోని శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యాక్షులు చేగూరి రామకృష్ణ గౌడ్ పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఎంపీడీఓ సంపత్ కుమార్‌ను ఘనంగా సన్మానించిన అధికారులు

**శామీర్ పేట్ ( జనంసాక్షి):**
ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సర్వ సాధారణమని విశ్రాంత జీవితంలో ఏలాంటి ఒత్తిడులకు లోనుకాకుండా ఆరోగ్యంగా ఆనందంగా శేష జీవితం గడపాలని మేడ్చల్ జడ్పిపి సిఈఓ కాంతమ్మ ఆకాంక్షించారు. సోమవారం శామీర్ పేట మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శామీర్ పేట్ ఇన్చార్జ్ ఎంపిడిఓ సంపత్ కుమార్ పదవీ విరమణ మహెూత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా మేడ్చల్ జిల్లా పరిషత్ సిఈఓ కాంతమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎంపిడివోగా, సూపరిండెంట్‌గా ఉత్తమ సేవలు అందించారని కొనియాడారు. అనంతరం సంపత్ కుమార్ మాట్లాడుతూ.. తనకు సహకరించిన ఉద్యోగులందరికి, తనకు వెన్నంటి ఉండి ప్రోత్సహించిన కుటుంబ సభ్యులకు, అధికారులకు ప్రతి ఒక్కరికి దన్యవాదాలు తెలిపారు. అనంతరం సంపత్ కుమార్ దంపతులను జడ్పి సీఈఓ కాంతమ్మ. ఇతర ఉద్యోగులు, ప్రెస్ క్లబ్ సభ్యులు, సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. కార్య క్రమంలో మేడ్చల్ జిల్లా డిప్యూటి సిఈఓ నీరజ, శామీర్ పేట మాజి ఎంపిపి ఎల్లు బాయి, ఎంసిపల్లి సూపరిండెంట్ రాజా రత్నం, పంచాయతి కార్యదర్శులు, పాల్గొన్నారు.

# అక్టోబర్ 2న అన్నీ బంద్..!

హైదరాబాద్: మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని జీహెచ్ఎంసీ పరిధిలోని ఎద్దులు, గొర్రెలు, మేకల వధశాలలు, అలాగే రిటైల్ మాంసం, బీఫ్ దుకాణాలు అక్టోబర్ 2, 2025న మూసివేయాలని జీహెచ్ఎంసీ ఆదేశించింది. జీహెచ్ఎంసీ చట్టం-1955లోని విభాగం 533 (బి) ప్రకారం, 2025 సెప్టెంబర్ 24న జరిగిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆమోదించిన 172వ తీర్మానం ఆధారంగా ఈ ఆదేశాలు జారీ చేయబడ్డాయి.



# మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దివ్యాంగుల కాలనీ

### బీజేపీ సేవా పక్షంలో భాగంగా దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేసిన బీజేపీ నాయకులు..!!

**ఘట్కేసర్ సెప్టెంబర్,29 (జనం సాక్షి) :** భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు భారతీయ జనతా పార్టీ దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రవి నాయక్ నేనావత్ నేతృత్వంలో పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ, కె ఎల్ మహేంద్ర నగర్ దివ్యాంగుల కాలనీలో దివ్యాంగులను గౌరవించుకునే కార్యక్రమం దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ధివ్యాగులందరు హ్యాపీ బర్త్డే మోడీజీ అంటూ ప్రధాని నరేంద్ర మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిది బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణ్ నాయక్, బిజెపి మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, బీజేపీ ఎస్టి మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నానావత్ బిక్కు నాయక్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, పోచారం మున్సిపల్ అధ్యక్షులు నానావత్ సురేష్ నాయక్, మాజీ కౌన్సిలర్ గొంగళ్ల మహేష్, డి టి నాయక్, మున్సిపల్ ఉపాధ్యక్షులు గిరి, ప్రధాన కార్యదర్శులు కోన మల్లేష్, రేతి వెంకటేష్, కార్యదర్శి వంశీ కుమార్, శ్రీనివాసాచారి, తరుణ్ నాయక్, నూతన్ మిశ్రా,సరిత, కవిత, విజయ లక్ష్మి, రాధ, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల సమగ్ర అభివృద్ధికి 'బతుకమ్మ' గుర్తింపు

## జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి

**హైదరాబాద్ (జనంసాక్షి) :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి తార్నాక డివిజన్‌లోని నాగార్జున నగర్ కమిటీ హాల్‌లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బతుకమ్మ ఆట పోటీల్లో స్వయంగా పాల్గొని మహిళలను ప్రోత్స హించారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక ఆత్మను ప్రతిబింబిస్తుందని, మహిళల సమగ్ర అభివృద్ధికి ఈ పండుగ ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం రాష్ట్ర సంస్కృతిని



దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిలిపేలా చేస్తుందని తెలిపారు. అలాగే, మహిళల శ్రేయస్సు కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, ముఖ్యంగా మహిళా సంఘాల బలపర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఈ తరహా సాంస్కృతిక కార్యక్రమాలను మరింత ఉత్సాహభరితంగా నిర్వహించేందుకు జీహెచ్ఎంసీ సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్‌లో జమ్మి మొక్కను నాటిన కమిటీ సభ్యులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 29 (జనంసాక్షి) :** ఊరు ఊరికో జమ్మి చెట్టు.. గుడి గుడికో జమ్మి చెట్టు కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో జమ్మి చెట్టు మొక్కలను ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు సోమవారం నాటారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేణు గోపాల నాయుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వృక్షం జమ్మిని ప్రతీ ఊరిలో, ప్రతీ గుడిలో నెలకొల్పాలనే ఉద్దేశ్యంతో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయం అన్నారు. వేదకాలం నుంచి అత్యంత ప్రతిష్ట కలిగిన చెట్టుగా, భక్తి పూర్వకంగా అందరూ పూజించుకునే జమ్మి చెట్లును తెలంగాణ రాష్ట్ర వృక్షంగా ప్రభుత్వం గుర్తించింది. అయితే అనేక కారణాలతో అంతరించిపోతున్న జమ్మి చెట్లను దాని విశిష్టత రీత్యా ప్రతీ ఊరిలో, ప్రతీ గుడిలో ఉండేలా.. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ తరపున ఊరు ఊరుకో జమ్మి



చెట్టు గుడిగుడికో జమ్మి చెట్టు నినాదాన్ని జోగినపల్లి సంతోష్ కుమార్ గారు తీసుకున్నందుకు అందరి పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ క్లబ్ ట్రెజరర్ రాజేష్, సభ్యులు వర్దేల్లి బాపురావుతో పాటు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, హరితసేన రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్, ప్రెస్ క్లబ్ మేనేజర్ రాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## శరణ్య బొటిక్ ప్రారంభం

**అబ్దుల్లాపూర్ మెట్టు, సెప్టెంబర్ 29 (జనం సాక్షి):** పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ పరిధిలో బోనమ్మ గుడి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శరణ్య బొటిక్ ను తాజా మాజీ కౌన్సిలర్ వద్దేపల్లి విద్యా విజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల స్వయం ఉపాధి అభివృద్ధికి ఇలాంటి వ్యాపార కేంద్రాలు తోడ్పడతాయని అభినందించారు. స్థానిక మహిళలు, యువతీ యువకులు స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముత్తడి రమాదేవి మల్లారెడ్డి, యాజమాన్యం నర్సమ్మ, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**దోమ సెప్టెంబర్ 29 జనంసాక్షి :** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. వివిధ రకాల పూలతో బతుకమ్మల పేర్చి మహిళలు ఆటపాటలతో నృత్యలు చేశారు. బతుకమ్మ సంబరాలు తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతికానీ, బతుకమ్మ పండుగ మహిళలకు ప్రత్యేకమైనదని, ఈ పండుగలో తెలంగాణ సంప్రదాయం, ఆచారాలు, ఆత్మీయత ప్రతిబింబిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత అనుగ్రహంతో ప్రజలంతా సంతోషంగా జీవించాలి

### అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన గూళ్ళ సుధాకర్ శ్రీలత దంపతులు



**తలకొండపల్లి సెప్టెంబర్ 29(జనంసాక్షి):** దుర్గామాత అనుగ్రహంతో ప్రజలందరి ఆటంకాలు తొలిగ,సంతోషంగా జీవించాలని బీఆర్ఎస్ మండల నాయకులు గూళ్ల సుధాకర్ అన్నారు.తలకొండపల్లి మండల పరిధిలోని మాదాయ పల్లి గ్రామంలో కోటమైసమ్మ ఆలయ సన్నిధిలో ఏర్పాటు చేసిన దుర్గామాత,కు దేవిశరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం బారాస మండల నాయకులు గూళ్ళ సుధాకర్,శ్రీలత దంపతులు అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు గూళ్ల సుధాకర్ శ్రీలత దంపతులను దేవుని శాలువాతో సత్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..భక్తిశ్రద్ధలతో దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా గ్రామంలో జరుగుతున్నాయని,అమ్మవారి చల్లని చూపు గ్రామ,మండల ప్రజలందరిపై ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.గ్రామ దేవతలను పూజించడం ఆరాధించడం మన హిందూ సంస్కృతి సాంప్రదాయమని అన్నారు.అన్ని వర్గాల ప్రజలు తమ ఇష్ట దైవాన్ని ఆరాధించాలని,నేటితరం యువత హిందూ సంస్కృతి సాంప్రదాయాలను అనుసరిస్తూ ధర్మాన్ని కాపాడుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గూళ్ల చరణ్ కుమార్,గూళ్ళ సత్యం,దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు,మహిళలు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బిజెపి సత్తా చాటాలి

## బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి



**మర్పల్లి సెప్టెంబర్ 29 (జనంసాక్షి) :** జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సత్తా చాటాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను గ్రామాల ప్రజలకు వివరించి బిజెపికి ఓటు వేసే విధంగా చూడాలని మర్పల్లి మండల బిజెపి అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయ ఆవరణలో మండల పార్టీ అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలంతా బిజెపి వైపు నరేంద్ర మోడీ పాలన వైపు చూస్తున్నారని అన్నారు. ప్రజలంతా అధికార కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను నమ్మే పరిస్థితి లేదని, గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లక్ష్మన్, నాయకులు బలరాం గౌడ్, నాగన్న, మండల ప్రధాన కార్యదర్శి, శ్రీమంత్ కుమార్, జైపాల్, మైపాల్ రెడ్డి, రమేష్, శురేష్, సంగమేష్, లకిరామ్, శేఖర్, శ్రీకాంత్, ఆనందము, అమర్నాథ్, విజయ్ కుమార్, బలవత్ రెడ్డి, నాగిరెడ్డి, తుల్జన, శేఖర్, నగేష్, గణేష్, మల్లేష్,శివ, మధు, వీరన్న, శాంతు కుమార్,చిరంజీవి నరేష్ వినయ్, సంపత్ గౌడ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## మందుబాబులకు మొగిలిగుండ్ల అంగన్వాడి కేంద్రం అడ్డా

**మర్పల్లి సెప్టెంబర్ 29 (జనంసాక్షి)** మర్పల్లి మండల పరిధిలోని మొగిలి గుండ్ల గ్రామంలోని అంగన్వాడి కేంద్రం మందుబాబులకు అడ్డాగా మారిందని గ్రామస్తులు పేర్కొన్నారు. నిత్యం అంగన్వాడి కేంద్రంలో మద్యం తాగుతూ అసంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు. అంగన్వాడి కేంద్రానికి పక్కనే ప్రభుత్వ పాఠశాల కూడా ఉంది మద్యం తాగి సీసాలను పగలగొట్టడం వల్ల పాఠశాలకు రావడానికి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అడ్డాగా చేసుకొని మద్యం తాగుతూ కొందరు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## సీసీ కెమెరాలపై బొంపల్లి గ్రామంలో అవగాహన

### దోమ ఎస్సై వసంత్ జాదవ్



**దోమ సెప్టెంబర్ 29 (జనంసాక్షి) :** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో ఎస్సై వసంత్ జాదవ్ గ్రామ ప్రజలతో అవగాహన ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ వసంత్ మాట్లాడుతూ గ్రామంలో వీలైతే తమ ఇంటిదగ్గర సిసి కెమెరాలను నిర్మించుకోవాలని గ్రామంలో కూడా రోడ్డుపైన సీసీ కెమెరాలను బాగు చేయాలని గ్రామ పంచాయతీకి తెలియజేశారు. అదేవిధంగా దసరా పండుగను అందరూ ఇలాంటి అల్లర్లు చేయకుండా సమరస్యంగా జరుపుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పండుగ పూట జాగ్రత్తగా ఉండాలి : కందుకూరు సీఐ సీతారాం



**మహేశ్వరం,సెప్టెంబర్ 29(జనంసాక్షి):** దసరా పండుగకు ఊర్లకు వెళ్లే వాళ్లు ఇంట్లో విలువైన వస్తువులు నగదును ఇంట్లో ఉంచకుడా దాన్ని కందుకూరు సీఐ సీతారాం అన్నారు.సోమవారం కందుకూరు మండలం రాచులూరు గ్రామంలో కమ్యూనిటీ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ సీతారాం మాట్లాడుతూ... మహిళలు ఇంటి ముందు ముగ్గులు వేసేటప్పుడు,బయటకు వెళ్లేటప్పుడు మహిళలు మెడలోని బంగారంను జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. కొత్త వ్యక్తులు అనుమానిత వ్యక్తులు ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో రాచులూరు గ్రామస్థులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించేంత వరకు పోరాటం సాగిస్తాం



**మొయినాబాద్ జనంసాక్షి:** తెలంగాణలో అనేక మంది నిరుద్యోగులు అనేక సమస్యలతో సతమతవుతున్నారని వారి సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు బీజేవైఎం పోరాటం సాగిస్తూనే ఉంటుందని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్ పేర్కొన్నారు. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులైన కుండే గణేష్ భాధ్యతలు చేపట్టే ముందు తన స్వగ్రామం మొయినాబాద్ మండలం రెడ్డిపల్లి నుంచి భారీ ర్యాలీతో బయలుదేరి వెళ్లారు. మార్గమధ్య చిలుకూరు బాలాజీని దర్శించుకొని నగరానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేవైఎం నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. అంతే కాకుండా బీజేపీ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే విధంగా పనిచేస్తుందని చెప్పారు. తనపై నమ్మకంతో భాధ్యతలు అప్పజెప్పిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రత్నం, కంజర్ల ప్రకాష్, మొయినాబాద్ మున్సిపల్, రూరల్ అధ్యక్షులు శ్రీకాంత్, మధుసూదన్ రెడ్డి. చంద్రశేఖరరెడ్డి.. ఓబీసీ జిల్లా కన్వీనర్ వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నర్సింహ్మారెడ్డి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## తలకొండపల్లి మాజీ ఎంపీపీ మాతృమూర్తి అకాల మరణం

### సంతాపం వ్యక్తం చేసిన పలువురు ప్రజా ప్రతినిధులు



**తలకొండపల్లి సెప్టెంబర్ 29 (జనంసాక్షి):** తలకొండ పల్లి మండలం మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు మాతృ మూర్తి డప్పు సాయమ్మ, (80) సోమవారం ఉదయం ఆకస్మిక మరణం పొందారు.విషయం తెలుసుకున్న కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి విదేశాలలో ఉన్నందున,తన సహోదరుడు వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులను మృతురాలి స్వగ్రామం వెంకట్రావుపేట గ్రామానికి పంపించి,డప్పు సాయమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.అనంతరం మండల ప్రజా ప్రతినిధులు మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు,కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సైదుపల్లి వెంకట్ రెడ్డి,నాయకులు జి.సూదకర్,మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,రాజు రెడ్డి,డేవిడ్,శంకర్ నాయక్,డిసిసి కార్యదర్శి రవిందర్ యాదవ్,ఏఎంసీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్,తూర్పు శ్రీను,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రేణురెడ్డి, మచ్చేందర్,వెంకటయ్య,చెన్నయ్య,మైసయ్య,డిగ్రీ కృష్ణ, ఆరీఫ్, జనార్ధన్, చెన్నకేశవులు తదితరులు ఉన్నారు.

## గంగమ్మ చెంతకు బంగారు బతుకమ్మలు





**మోమిన్ పేట సెప్టెంబర్ 29 (జనం సాక్షి) :** శ్రీలక్ష్మి నీ మహిమలు గౌరమ్మ... చిత్రమై తోచుమ మో.. గౌరమ్మ.. ఒక్కేసి పువ్వేసి చందమామ.. అంటూ ఆడపడుచులు హెూరెత్తిం చారు. రామ రామ రామ ఉయ్యాలో అని ప్రకృతి పాటలతో మైమరిపించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళలు మరిపెడ మండల వ్యాప్తంగాసోమవారంభక్తిశ్రద్ధలతో సద్దుల బతుకమ్మ నిర్వహించుకున్నారు. ఉదయాన్నే సేకరించిన తంగేడు, గునుగు తదితర పూలతో మహిళలు తలంటు స్నానాలు ఆచరించి, ఉపవాస దీక్షతో, రకరకాల అందమైన పూలతో బతుకమ్మను పేర్చారు. ఈసందర్భంగా కుటుంబ సమేతంగాగౌరీపూజలుఆచరించారు.సాయంత్రంబతుకమ్మగాట్ల ఊరి చివర ఉన్న చెరువుప్రాంతాలకు డప్పుచప్పుళ్ళు,కోలాటాల మధ్య మహిళలు ర్యాలీగావెళ్లిబతుకమ్మలనుఒకచోటకుచేరుకున్నారు. అనంతరం వాటి చుట్టూతిరుగుతూఆట,పాటలతోఉర్రూతలూగించారు. చెరువులు కుంటలు, వాగుల్లోబతుకమ్మలనునిమజ్జనం చేశారు. వాయినాలు ఇచ్చి పుచ్చుకొని ఇళ్లకు తిరిగి వెళ్లారు.

## మున్నూరుకాపుల సంక్షేమానికి, ఐక్యతకు నూతన కమిటీ నిరంతర కృషి

### మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**రాజేంద్రనగర్, సెప్టెంబర్29(జనంసాక్షి) :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని కార్యవర్గంను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా మీరంపల్లి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా పరమటి సతీష్, కోశాధికారిగా ఆకుల మహేష్, ఉపాధ్యక్షులుగా శ్రీశైలం, శ్రీనివాస్, అంజయ్య, సంయుక్త కార్యదర్శులుగా శ్రీకాంత్, శివకుమార్, సహాయ కోశాధికారులుగా ఉమేష్, జగన్, న్యాయ సలహాదారులుగా డి.జగన్నాథం, ఆనందం, వెంకటేష్, చైర్మన్గా ఆంజనేయులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సంఘం నూతన అధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడుతూ మున్నూరు కాపులు అనైక్యత కారణంగా విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో చాలా వెనుబడి ఉన్నారన్నారు. మున్నూరు కాపుల సంక్షేమానికి, ఐక్యతకు నూతన కమిటీ రేయింబవళ్లు కష్టపడుతుందన్నారు. పేద మున్నూరు కాపు బిడ్డలకు ఉన్నత



చదువులు చదించేందుకు ఆర్థికంగా స్థిరపడ్డ మున్నూరు కాపులు చేయూతనిచ్చేలా కృషి చేస్తామన్నారు. బండ్లగూడ కార్పోరేషన్లో ఉన్న ప్రతీ మున్నూరుకాపు కులస్థుడి గడపకు వెళ్తామని, అందరిని చైతన్యం చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాలన్నీ పేద మున్నూరు కాపులకు వర్తింపచేస్తామని ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ బాధ్యతను నాకు అప్పగించిన పెద్దలందరికి ధన్యవాదాలు తెలిపారు.

## సరస్వతి నగర్ కాలనీలో వైభవంగా బతుకమ్మ ఉత్సవాలు



**అల్వాల్, సెప్టెంబర్ 29(జనంసాక్షి):** లోతుకుంట సరస్వతి నగర్ కాలనీలో భతుకమ్మ ఉత్సవాలను సెప్టెంబర్ 21 నుండి 29 వరకు ఘనంగా నిర్వహించారు. వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ రెసిడెంట్స్ ఆఫ్ సరస్వతి నగర్ కాలనీ ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు మహిళలు, పిల్లలు సాంప్రదాయ పూలతో భతుకమ్మలను అలంకరించి, ఆడిపాడుతూ పండుగ ఉత్సాహాన్ని పంచుకున్నారు. ఉత్సవాల శోభను చాటిన సద్దుల భతుకమ్మ కార్యక్రమం 29వ తేదీ సాయంత్రం 5 గంటలకు ప్రారంభమై, రాత్రి 10 గంటలకు నిమజ్జనం జరిగింది. కాలనీలోని రోడ్ నెం.1, లేన్ నెం.3, క్రాస్ రోడ్ వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భతుకమ్మ, డాన్స్, డాండియా, పిల్లల డాన్స్ పోటీల్లో పాల్గొన్న వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రత్యేక ప్రదర్శనలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ వేడుకల నిర్వహణలో సెలెక్షన్ కమిటీలో కరుణ పుల్లారెడ్డి, శ్రీమతి మోహినీ కుమారి, నాగ పద్మావతి కీలక బాధ్యతలు చేపట్టగా, ఆర్గనైజింగ్ కమిటీలో అనురాధ, సింధు, లక్ష్మీ బాయి, పద్మలత, రాజని, పద్మ, మమత తదితరులు కృషి చేశారు. మహిళలు, బాలికల సందడితో సరస్వతి నగర్ కాలనీ భతుకమ్మ ఉత్సవాలు ఉత్సాహభరితంగా ముగిశాయి.

## మోత్కూర్‌లో అక్షరాభ్యాసం



**దోమ సెప్టెంబర్ 29 జనంసాక్షి :** దోమ మండలం,మోత్కూర్ గ్రామంలో దేవి నవరాత్రులలో 8వ రోజు అయిన శ్రీ సరస్వతి దేవి అలంకారం సందర్భంగా బోనమ్మ గుడి దగ్గర అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించి,గ్రామంలోని చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించి వారు ఉన్నత చదువులు చదివి వారి కుటుంబానికి,గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని,అమ్మ వారి దీవెనలు అందరిపై వుండాలని పూజ చేసిన దేవాదాయ కమిటీ చైర్మన్ రాజేశ్వరమ్మ ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీకాంత్,భాస్కర్,లింగయ్య, వెంకటయ్య,చెన్నయ్య,నర్సింలు, యాదయ్య,మల్లేష్,యాదగిరి, బాలరాజ్,యాదగిరి,ఆంజనేయులు, ఇస్వయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దుర్గా దేవి మండపాలను దర్శించుకున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, సెప్టెంబర్ 29 (జనం సాక్షి) :** దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హయత్ నగర్ డివిజన్ లోని కుంట్లూర్ రోడ్డు హనుమాన్ దేవాలయం, రాజప్ప నగర్, హై కోర్ట్ కాలనీ లలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో డివిజన్లోని ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండే విధంగా దీవించాలని అమ్మవారిని కోరుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవన్ అన్న మిత్రబృందం సభ్యులు పాండల శ్రీధర్, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, మధుసూధన్, సురేష్, అరుణ్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి ఆలయంలో సరస్వతి దేవిగా దర్శన మిచ్చిన అమ్మవారు



**శామీర్‌పేట ( జనంసాక్షి) :** శ్రీ గాయత్రి మహా క్షేత్రంలో శ్రీ సరస్వతి దేవి అమ్మవారు దర్శనమిచ్చారు. శామీర్ పేట మండలం తూంకుంట పరిధిలోని శ్రీ గాయత్రి మహా క్షేత్రంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయ వ్యవస్థాపకులు శిష్య పరివ్రాజక వాక్ బ్రహ్మ, శ్రీ రాఘవేంద్ర స్వామి ఉపాసకులు డాక్టర్ ఎస్వీఎల్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో అమ్మవారిని సరస్వతి దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



కుతుబుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని దుండిగల్ గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు టీపీసీసీ ప్రచార కమిటీ మెంబర్ లద్ధిపీర్ల నర్సింగ్ గౌడ్, ఆయన సతీమణి లద్ది పీర్ల పావని గౌడ్, కూతురు తో కలిసి మున్సిపల్ కార్మికులకు ప్రతి బతుకమ్మ పండుగకు ఏటా దుస్తుల పంపిణీ చేసే విధంగా సోమవారం వారి కుటుంబం చేతుల మీదుగా మహిళా కార్మికులకు చీరలను గాజులను తాంబూలంగా సమర్పించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామారం సునీత, గుడ్ల వీరమని, కొల్తురి సత్తెమ్మ, నర్సి గారి ఇంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

**నిజాంపేట్ సెప్టెంబర్ 29( జనంసాక్షి)**